పోలీసుల కవాతు

ఇంద్రవెల్లి, మే 8 : లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉట్నూర్ సీఐ మొగలి, ఎస్ఐ దుబ్బాక సునీల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు, బజార్‌గల్లి, చిచ్‌ధరిఖానాపూర్ రోడ్డు మీదుగా పోలీసులు, కేంద్ర ప్రత్యేక బలగాలు సీఆర్‌పీఎఫ్‌లు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

బోథ్, మే 8 : విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ మెడిచేల్మ ఆధ్వర్యంలో సభ్యులు బుధవారం నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

కేటీఆర్ రోడ్‌షోకు తరలిరావాలి

దిలావర్‌పూర్, మే 8 : నిర్మల్‌లో గురువారం సాయంత్రం 7 గంటలకు నిర్వహించే మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్డుషోను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు ఏలాల చిన్నరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు కేటీఆర్ రోడ్‌షోకు ప్రజలు, అభిమానులు తరలివచ్చేలా చైతన్య పరచాలని కోరారు.

కుంటాల, మే 8: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భైంసా పట్టణంలో గురువారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించనున్నందున నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు ఒక ప్రకటనలో కోరారు.

మస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలి

కుంటాల, మే 8 : ఉపాధి హామీ కూలీల మస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం కుంటాల ఐకేపీ మీటింగ్ హాలులో 2024 సంవత్సరానికి గాను జరిగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీలో ఆమె పాల్గొన్నారు. చేపట్టిన పనులు, రిజిస్టర్ల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. మస్టర్ల నిర్వహణ మెరుగుపరుచుకోవాలని సిబ్బందికి సూచించారు. సమావేశంలో ఎంపీడీవో ఎంఏ రహీం, డీఆర్‌డీవో హెచ్‌ఆర్ మేనేజర్ సుధాకర్, ఎస్ఆర్పీ భగవంత్ రావ్, ఏపీవో నవీన్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

కౌన్సిలర్ కుటుంబ సభ్యులకు పరామర్శ

ఎదులాపురం, మే 8 : బీఆర్ఎస్ పార్టీ వార్డు కౌన్సిలర్ సంగీత దమ్మపాల్ అమ్మమ్మ దానపెల్లి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న బుధవారం వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మృతిగల కారణాలను తెలుసుకుని అధైర్య పడవద్దని సూచించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

నర్సింగ్ విద్యార్థి అదృశ్యం

ఎదులాపురం, మే 8 : ఆదిలాబాద్‌లోని నర్సింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉట్నూర్‌కు చెందిన యువతి ఈ నెల 4వ తేదీన తన ఇంటికి వెళ్తునంటూ ప్రిన్సిపాల్‌కు సెలవు పత్రం ఇచ్చి ఊరికి వెళ్ళింది. కాగా బుధవారం తండ్రి కూతురును చూడడానికి ఆదిలాబాద్ నర్సింగ్ కళాశాలకు వచ్చారు. తన కూతురు మూడు రోజుల క్రితమే ఇంటికి వెళ్లిన విషయం తెలిసింది. కూతురు ఇంటికి రాకపోగా కాలేజ్‌లో లేకపోవడంతో ఆందోళన చెందిన తండ్రి టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ తెలిపారు.

బోథ్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఇచ్చోడ: ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైనథ్ : పాఠన్‌లో ..



తాంసి: కరపత్రాలు అందజేస్తూ ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

- ఎంపీగా ఆత్రం సక్కును గెలిపించాలి
- ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్



ఖానాపూర్: ప్రచారం చేస్తున్న ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్

ఖానాపూర్, మే 8: మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను నమ్మేస్థితిలో నేడు తెలంగాణ ప్రజలు లేరని, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు ఖలీల్, రాజు, ప్రదీప్, రామునాయక్, లింగన్న, మహేందర్, రాజన్న, సోయాబ్, మెహ్రాజ్, సుమన్ పాల్గొన్నారు.

తప్పుడు మాటలను నమ్మొద్దు

ఖానాపూర్ రూరల్, మే 9: బీజేపీ, కాంగ్రెస్ తప్పుడు మాటలను నమ్మవద్దని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజక వర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. ఖానాపూర్ మండలం సత్తనపల్లి, సేవ్యనాయక్ తండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధి కూలీలు పని చేస్తున్న ప్రదేశానికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు అల్లి రాజమల్లయ్య, దామెర శ్రీనివాస్, అడిదెల మహేందర్, అల్లి మల్లేశ్, అనిల్, అమృనాయక్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠన్ గ్రామంలో..

జైనథ్(బేల), మే 8 : బేల మండలం పాఠన్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టారు. కారు గుర్తుకు ఓటేసి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, నాయకులు దేవన్న, గంభీర్ ఠాక్రే, సతీష్ పవార్, మంగేశ్, మధుకర్, సునీల్ పాల్గొన్నారు.

బోథ్‌లో...

బోథ్, మే 8 : మండల కేంద్రంలోని హనుమాన్ నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

ఇచ్చోడ(సిరికొండ), మే 8 : సిరికొండ మండలంలోని రాయిగూడ, పొన్నఎక్స్ రోడ్, పొన్న గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒరగంటి పెంటన్న, సుంకిడి సర్పంచ్ రోహిదాస్, పొన్న ఎంపీటీసీ సూర్యకాంత్, సిరికొండ ఎంపీటీసీ పర్వీన్ లతీఫ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, మాజీ ఉప సర్పంచ్ తోకల చందు, సాయిని నర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి మండలంలో...

ఇంద్రవెల్లి, మే 8 : దస్నాపూర్, దస్నాపూర్ గూడ, కోల్‌పాండ్రి, మల్కుగూడ గ్రామాల్లో ఎంపీపీ పోటే శోభాబాయి కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

నార్నూర్‌లో..

నార్నూర్, మే 8 : మండల కేంద్రంలోని కాలనీల్లో నార్నూర్ సహకార సంఘం చైర్మన్ సురేశ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు రూప్‌దేవ్ ఆధ్వర్యంలో ఆత్రం సక్కు గెలుపు కోసం గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనక ప్రభాకర్, రాథోడ్ రామేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు సుభాష్, సయ్యద్‌ఖానీం, మానిక్‌రావ్ పాల్గొన్నారు.

ఓడెప్లిలో..

దిలావర్‌పూర్, మే 8: ఓడ్డెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు ఏలాల చిన్నరెడ్డి, వెంకగారి నర్సయ్య (జాన్‌సత్య), రాథోడ్ అశోక్, టెంబుర్నీ సుదన్, బొల్ల ఆనందం, రమణ పాల్గొన్నారు.

ముథోల్ మండలంలో..

ముథోల్, మే 8 : మండలంలోని విట్టోలితండా, ఎడ్‌బిడ్ తండా, వడ్తాల గ్రామాల్లో ముథోల్ తాలుకా ఇన్‌చార్జి సభ్యుడు లోలం శ్యాంసుందర్ కార్యకర్తలతో కలిసి ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాధర్, నాయకులు విఠల్, ముత్యం, బాబు, గణపతి, గంగాధర్ పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే పల్లెలు అభివృద్ధి

దస్తురాబాద్, మే 8 : కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే పట్టణాలు, పల్లెలు అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి భూక్యా జానుబాయి అన్నారు. మండంలలోని మున్యాల, మున్యాలతండా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకేట్లు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ముడికే ఐలయ్య యాదవ్, జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి అర్గుల రాజనర్సయ్య, నాయకులు ఒడిసే మాణిక్ రావ్, బొమ్మెన గోపి, ఎండపెల్లి గంగన్న, దాసరి సుధాకర్, దుర్గం రాజలింగం, దుర్గం శంకర్, సురేశ్ నాయక్, శ్రీనివాస్, మర్రిపెల్లి విజయ్, అల్తాటి రాజేందర్, గంగుల్ నాయక్, వెంకటేశ్, రవి చారి, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్నూర్: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: దస్నాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ పోటే శోభాబాయి

గిరి గ్రామాలాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

తాంసి, మే 8: పేదలకు సంక్షేమ పథకాలు అందించి గిరి గ్రామాలకు అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు అన్నారు. గిరిగామ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, నాయకులు ఉత్తమ్, మహేందర్, మల్లయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

దిలావర్‌పూర్: ఓడ్డెపల్లిలో...

ముథోల్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దస్తురాబాద్: మున్యాలలో మాట్లాడుతున్న భూక్యా జాను బాయి

పోలింగ్ కేంద్రం పరిశీలన

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాస్

భైంసా టౌన్, మే 8 : వానల్‌పాడ్, వాటోలి పోలింగ్ కేంద్రాలను బుధవారం డీపీవో శ్రీనివాస్ పరిశీలించారు. కేంద్రంలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఈసీ రాజేశ్వర్, కార్యదర్శులు చాట్ల గాయత్రి, అనిత ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసిన వైద్య ఉద్యోగులు

ఎదులాపురం, మే 8 : ఎన్నికల విధులు కేటాయించిన వైద్య శాఖ ఉద్యోగులు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించడంలో వైద్యశాఖలోని వందశాతం మంది ఉద్యోగులు ఓటు వేశారు.

బంగారు గొలుసు అపహరణ

నిర్మల్ అర్బన్, మే 8 : దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి గ్రామానికి చెందిన ఈరవర్తి స్వర్ణలత తన భర్తతో కలిసి కారులో నిర్మల్‌కు షాపింగ్ నిమత్తం బుధవారం వచ్చింది. బస్టాండ్ సమీపంలో కారును పార్క్ చేసి నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో వెనుక నుంచి బైక్‌పై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆమె మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు గొలుసును అపహరించుకొని పోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేశ్వర్ గౌడ్ తెలిపారు.

స్కూటీ దగ్ధం

భైంసా, మే 8: కడెంకు చెందిన రమేశ్ స్కూటీపై పని నిమిత్తం భైంసాకు వస్తున్నాడు. పట్టణంలోని గణేశ్ ఇండస్ట్రీ వద్ద స్కూటీ లోంచి మంటలు చెలరేగాయి. బండిని పక్కకు ఆపి దిగి చూస్తుండగానే ఒక్కసారిగా మంటలు చెలరేగి స్కూటీ దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

నిర్మల్ అర్బన్, మే 8 : టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష)పై నిర్లక్ష్యం వహించిన విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని జాక్టో, యూఎస్ఎస్ఎ ఉపాధ్యాయ సంఘం నాయకులు అన్నారు. బుధవారం నిర్మల్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయ సంక్షోభానికి కారణమైన టెట్ విధానంపై ఖండించారు. ఈ విషయంపై విద్యాశాఖ కమిషనర్‌పై చర్య తీసుకోని టెట్ ఆప్లికేషన్ ఫీజును ఉపాధ్యాయులకు తిరిగి చెల్లించాలని అన్నారు. సమావేశంలో భూమన్న యాదవ్, శంకర్, విజయ్ కుమార్, మహీంద్ర చారి పాల్గొన్నారు.

మందోట స్థలంపై రాద్దాంతం తగదు

ఖానాపూర్ టౌన్, మే 8 : ఖానాపూర్‌లోని వివిధ కుల సంఘాలకు చెందిన స్థలం, పశువుల మందోట స్థలంపై కొందరు కావాలనే రాద్దాంతం చేస్తున్నారని ఖానాపూర్, తిమ్మాపూర్‌కు చెందిన పలువురు కుల సంఘాల నాయకులు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లడారు. అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలకు చెందిన భూమి అన్యాక్రాంతం అవుతుందన్నారు. త్వరలోనే ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా కుల సంఘాల నాయకులు సతీశ్‌రావ్ దేశ్‌పాండే, గంగాధర్, కిషన్, శంకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొదు

ఇచ్చోడ, మే 8 : ఎన్నికల్లో కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దని ఎమ్మార్పీఎస్ బోథ్ నియోజకవర్గ కన్వీనర్ దుబ్బాక సుభాష్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్నప్పుడు వర్గీకరణ కమిటీ వేసి చేతులు దులుపుకుందన్నారు. ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్లు ఎంపీ స్థానాల్లో ఒక మాదిగకు అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు చిట్టి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు సాయి, మండల ప్రధాన కార్యదర్శి అనిల్, నాయకులు విష్ణు, రాజు, రవి పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ కార్యవర్గం ఎన్నిక

భైంసా, మే 8 : భైంసా మండల ఆర్ఎంపీ, పీఎంపీ కార్యవర్గాన్ని పట్టణ కేంద్రంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అర్జున్, ఉపాధ్యక్షుడిగా సునీల్, ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్, కోశాధికారిగా తుకారాం, సహాయ కార్యదర్శులుగా రాజు, శంకర్, సలహా సభ్యులుగా విజయ్ కుమార్, అశోక్, గణపతి, భోజారెడ్డి, కపిల్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షుడు మోహన్, కార్యదర్శి సాగర్, కుభీర్ మండలాధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి

జైనథ్, మే 8 : బీజేపీ పార్టీని ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా బుధవారం మండలంలోని లేఖర్‌వాడ, పెండల్‌వాడ, భోరజ్, తరోడ(బీ), నిరాల గ్రామాల్లో సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటల రాములు, నాయకులు అరుణ్‌కుమార్, కృష్ణ స్వామి, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు గణేశ్, రాజన్న, రైతు సంఘం నాయకులు భూమన్న పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ అధికారుల దాడులు

దస్తురాబాద్, మే 8 : ఎర్రగుంట గ్రామంలో బుధవారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. 10 లీటర్ల గుడంబా, 2500 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో సీఐలు గంగారెడ్డి, అక్బర్ హుస్సేన్, నజీర్ హుస్సేన్, ఎస్ఐలు పాల్గొన్నారు.

వరల్డ్ రెడ్ క్రాస్ డే వేడుకలు

ఎదులాపురం, మే 8 : ఆదిలాబాద్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో బుధవారం వరల్డ్ రెడ్ క్రాస్ డే, సికిల్ సెల్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సొసైటీ ఫౌండర్ జాన్‌హెన్రీడునంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ బాలశంకర్‌కృష్ణ, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడు సామల ప్రశాంత్, జిల్లా సమన్వయకర్తలు డాక్టర్ ప్రపుల్‌వార్ఘే, దేవన్న, చరణ్‌గౌడ్, రూపేశ్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్యారెంటీలు అబద్ధపు హామీలే

తాంసి: మాట్లాడుతున్న జడ్పీటీసీ తాటిపల్లి రాజు

తాంసి, మే 8 : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అబద్ధపు హామీలేనని జడ్పీటీసీ తాటిపల్లి రాజు అన్నారు. బుధవారం కప్పర్ల గ్రామంలో ప్రచారం చేపట్టి బీజేపీ అభ్యర్థి నగేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి, కప్పర్ల మాజీ సర్పంచ్ సదానందం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంటాల మండలంలో..

కుంటాల : లింబా(కే)లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

కుంటాల, మే 8 : మండలంలోని కల్లూరు, లింబా(బీ), లింబా(కే) గ్రామాల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్‌కు మద్దతుగా బుధవారం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అప్క గజ్జారాం, బీజేపీ మండలాధ్యక్షుడు గుద్దేటి నర్సయ్య, నాయకులు జీవీ రమణ రావు, జక్కుల గజేందర్, శివ, కళ్యాణి సూర్యవంశీ సాయి, సాయి పాల్గొన్నారు.

ఓటర్లకు తోరణాలతో స్వాగతం

కుంటాల, మే 8 : గరిష్ఠ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేలా ఆకర్షించేందుకు ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం కుంటాల మండలం లింబా(కే) గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఓటర్లకు స్వాగతం పలికేందుకు కార్పెట్, పూలు, తాగునీరు, మూత్రశాలలు లాంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో ఎంఏ రహీం, డీఆర్డీవో హెచ్‌ఆర్ మేనేజర్ సుధాకర్, ఏపీఎం అశోక్, ఏపీవో నవీన్, పంచాయతీ కార్యదర్శి గంగాప్రసాద్ ఉన్నారు.

భారత రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించాలి

ఎదులాపురం, మే 8 : భారత రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించాలని (డీఎస్పీ) ధర్మ సమాజ్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మెస్రం గంగాదేవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేశ్‌తో కలిసి ఆమె మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామన్న కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలన్నారు. ఈ నెల10వ తేదీన ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ రానున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఎస్పీ నాయకులు రాజేశ్వర్, సంతోష్, ఎనగంటి రవి, ప్రశాంత్, నారాయణ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నిర్మల్ టౌన్, మే 8 : ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించి సమస్యలు పరిష్కరించాలని టీయూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్మల్‌లో జడ్పీ సీఈవో గోవిందన్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరమేశ్వర్, వాహెద్‌ఖాన్, ధర్మరాజ్, నర్సయ్య ఉన్నారు.

అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలి

నిర్మల్ టౌన్, మే 8 : నిర్మల్‌లో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రంజిత్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ నాయకులు గణేశ్, నవీన్, రంజిత్ శ్రీధర్, రవి ఉన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీ

ప్రచారం చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్‌రావు పాటిల్, దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్

ఎదులాపురం, మే 8 : బీజేపీ పదేండ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్‌రావు పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ముడుగపు దామోదర్ రెడ్డి, దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్‌తో కలిసి ప్రచారం చేశారు. ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డోప్తాల మాజీ సర్పంచ్ శంకర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు దినేశ్ గౌడ్ పాల్గొన్నారు.

బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

ఇచ్చోడ : సిరికొండలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇచ్చోడ(సిరికొండ), మే 8: దేశంలో పదేండ్లు అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి చేయకుండా, వ్యాపారవేత్తలకు లాభం చేకూర్చిన బీజేపీ ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎలేటి అశ్విన్ రెడ్డి అన్నారు. సిరికొండలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఇమామ్, నాయకులు ఈశ్వర్, మాధవ్ పటేల్, కిషన్ పటేల్, ఇమ్రాన్, ఇమామ్, సంజీవ్, మల్లేశ్ పాల్గొన్నారు.

నార్నూర్ మండలంలో..

నార్నూర్, మే 8 : నార్నూర్ మండల కేంద్రంతో పాటు ఖంపూర్, ఖాతిగూడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లొకండే దేవ్ రావ్, నాయకులు దుర్గే కాంతారావు, అయ్యూబ్, చౌహాన్ ప్రకాశ్, ల మహేందర్,అశోక్ పాల్గొన్నారు.

సోన్, మే 8 : నిర్మల్ మండలం తల్వేద గ్రామంలో ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కు